# Andhra Pradesh State Formation Day Celebrations at Dravidian University

తేదీ 01.11.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదివారం వర్శిటీ కమిటీ హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వర్శిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య సుశీల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య అనురాధ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి అయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన ఆంధ్రులకు ప్రాతః భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనాడని అన్నారు.మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాస కుమార్, పీఠాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

